# వ్యాస కౌముది





## మనభారతం

డా.వల్లూరుపల్లి శివాజీరావు

## 122
## మహాత్మా గాంధి-28



### Indian Opinion వార పత్రిక, దాని నిర్వహణ

1903 ఏప్రిల్ నెలలో ఒక రోజు సార్జెంట్ 'మదన్ జిత్ వ్యవహారిక్' (గుజరాత్ వాసి, ఒకప్పటి బొంబాయిలో ఉపాధ్యాయుడు) గాంధీజీ వద్దకు వచ్చి ఒక వార పత్రిక (Weekly) ప్రారంభిస్తే భారతీయులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ప్రతిపాదించాడు. ఆయనకు ఒక అంతర్జాతీయ ప్రింటింగ్ ప్రెస్ ఉంది. ఆ పత్రికకు "Indian Opinion" అని పేరు పెడితే బాగుటుందని సూచించాడు. ఆయనకు గాంధీజీ వివేకం మీద, విమర్శనాత్మక సూచనలు, అభిప్రాయాలమీద చాలా నమ్మకం వుంది. ఈ సూచన గాంధీజీకి నచ్చింది. ఈ పత్రిక ద్వారా దక్షిణ ఆఫ్రికాలో జాతి వివక్షత, మానవ హక్కులు ఉల్లంఘన మొద లగు విషయాలలో భారతీయులకు జరిగే అన్యాయాలను వివరించవచ్చని గాంధీజీ భావించారు.

మదన్ జిత్ ప్రతిపాదనను గాంధీజీ వెంటనే ఆమోదించారు. ఈ పత్రికకు నాటాల్ కాంగ్రెస్ సెక్ర టరీ, 42 ఏళ్ల 'మనసుఖ్ లాల్ నాజర్' (Mansukhlal Nazar) ను సంపాదకుడుగా నియమించటం జరి గింది. ఈ వార పత్రిక మొదటి సంచిక 1903 లో జూన్ 6 వ తేదీన వెలువడింది. ఈ పత్రిక ఇంగ్లీషుతో పాటు గుజరాతీ, హిందీ, తమిళం భాషలలో కూడా వెలువడింది. కొన్నాళ్ళకు ఈ ఇంగ్లీషు పత్రిక ప్రాచు ర్యం పొంది పాఠకుల సంఖ్య 20,000 దాటింది.

మొదట్లో ఈ పత్రిక దక్షిణ ఆఫ్రికాలో ఉన్న సాధారణ ప్రజాహిత చట్టాలు, వాటిని ప్రజలు (భార తీయులు) అనుసరించవలసిన, ఆచరించవలసిన విషయాలు, పద్ధతులు గురించి మాత్రమే వివరిం చింది, విశదపరచింది. ఆ సమయంలో బ్రిటిష్ ట్రాన్సవాల్ (Transvaal) ప్రభుత్వానికి ముఖ్య అధినేత,

నియంతగా ఉన్న Jan Smuts తో వైరం, శత్రుత్వం పెట్టుకోటానికి ఇష్టం లేక మధ్యే మార్గం (moderate tone) అవలంబించింది ఈ పత్రిక. కాని, క్రమక్రమంగా దక్షిణ ఆఫ్రికాలో ఒప్పంద కార్మికులు (indentured labourers) పడే కష్ట నష్టాలు, వారి పేదరికం, మొదలగు విషయాలను ఎత్తి చూపటం ప్రారంభించింది. ముఖ్యంగా భూస్వాములు వద్ద వ్యవసాయ చవిచూసే జాతి వివక్షత, కఠినమైన జీవన పరిస్థితులు గురించి సంపాదకీయాలు ద్వారా దేశానికి తెలియజేయటం జరిగింది.

అంతేగాక యజమానులు భారతీయులకు విధించే కఠినతరమైన శిక్షల గురించి ఈ పత్రిక బాగా ప్రచారం చేయటం మొదలుపెట్టింది. వీటితో పాటు దేశంలో ఏ జాతి ప్రజలలో లేని విధంగా ఈ భారతీ య ప్రజలలో ఉన్న ఆత్మహత్యల సంఖ్యలను కూడా ఎత్తి చూపటం జరిగింది. ఈ పక్షపాత వ్యవస్థను రద్దుచేయాలని ఈ పత్రికద్వారా ప్రచారం చేయటం కూడా జరిగింది. 1906 నుంచి ఈ పక్షపాత చట్టా లను Transvaal ప్రభుత్వం నిర్మూలించాలని, ప్రజలు వీటిని ధిక్కరించాలని ఈ పత్రిక పురిగొల్పింది. ప్రజ లకు జరిగే అన్యాయాలను, కష్ట నష్ఠాలను కళ్ళకు కట్టినట్లు ఎత్తిచూపటానికి కొన్ని ఛాయాచిత్రాలను కూడా ప్రతి కంచికలోను ఈ పత్రిక ముద్రించింది.

ఈ Indian Opinion పత్రికద్వారా ఈ వలస ప్రజల స్థితిగతులను, వైకల్యాలను భారతావనిలోని ప్రజలు తెలుసుకోవటానికి వీలయింది. ఈ పత్రిక నిర్వహణలో కలిగిన అనుభవం గాంధీజీకి భవిష్యత్తు కాలంలో భారతదేశం స్వతంత్ర సమర పోరాటంలో చాలా ఉపయోగపడింది. ఈ విషయం స్వయంగా గాంధీజీయే వెల్లడించటం జరిగింది. తరవాత కాలంలో ఈ పత్రిక నమూనాతో అయన భారతదేశంలో Young India, Harijan, మరియు Navjivan పత్రికలను నిర్వహించారు.

ఈ Indian Opinion దాదాపు 20 ఏళ్ళు (1903–1922) ప్రచురించబడింది. ఈ రెండు దశాబ్దాల కాలంలో ఈ పత్రిక చాలా కష్ట నష్ఠాలకు గురిఅయింది.

ఈ పత్రిక వలన గాంధీజీకి కలిగిన కష్ట నష్టాలు, ఆయన జీవితంలో జరిగిన మార్పులు

Indian Opinion పత్రిక ప్రారంభించినప్పుడు దీనిని ముద్రించటానికి ఖర్చు ఎక్కువ ఉండదని గాంధీజీ భావించారు. కాని కొద్ది వారాల తరువాత ఆర్ధిక పెరిగి పోయింది. గాంధీజీ ఈ పత్రిక సంపాదకుడు కాక పోయినా దీని ముద్రణ బాధ్యత ఆయనదే కాబట్టి ఈ అధిక ఆర్ధిక భారం భారం అయనే మోయటం అనివార్యం అయింది. ఒక సారి పత్రిక ప్రారంభించి మధ్యలో నిలిపివేయటం అవమాన కరంగా ఉంటుం ది. అందువల్ల గాంధీజీ తన సొంత ధనం ఈ పత్రిక నిర్వహణకు వినియోగించటం తప్పనిసరి అయింది. చివరకు ఆయన పొదుపు చేసుకున్న ధనం అంతా వినియోగించవలసి వచ్చింది. ఒక సారి ఒక నెలలో £75 చొప్పున ఆయన సొంత ధనం ఖర్చుపెట్టారు గాంధీజీ. దీని నిర్వహణలో గాంధీజీ

మొత్తం £1,600 ఖర్చు పెట్టవలసి వచ్చింది.

ఈ వార పత్రిక ప్రచురణ వాణిజ్యపరంగా నష్టం కలిగించినా దక్షిణ ఆఫ్రికా వలస భారతీయులకు చాలా ఉపయోగపడింది. దీని ప్రచురణ గాంధీజీ ఆధ్వర్యంలో జరిగినందువల్ల అందులో ఉన్న వార్త విశేషాలు, విషయాలు గాంధీజీ జీవితంలో జరిగిన మార్పులకు ప్రతిబింబాలే.

ఈ పత్రిక గురించి చాలా సంవత్సరాల తరువాత గాంధీజీ ఈ విధంగా వ్యాఖ్యానించారు:

"ఆ కాలంలో నేను నిర్వహించిన Indian Opinion వారపత్రిక లాగానే ఈ రోజు నేను Young India, మరియు 'Navajjivan' (నవజీవన్) వార పత్రికలను కూడా నిర్వహిస్తున్నాను. ప్రతి వారం శ్రద్ధగా మన స్సు పెట్టి వార్తా విశేషాలను Indian Opinion కు వ్రాస్తూ ఉండేవాడిని. అందులో 'సత్యాగ్రహ' (Satya-graha) కు సంబంధించిన 'సూత్రాలు' (principles), 'సాధన పద్ధతులు' (practices) వివరించాను."

"నా ఆధ్వర్యంలో పత్రిక నిర్వహించిన 10 ఏళ్లలో (1904 -1914), మధ్యలో నేను కారాగారంలో గడి

పిన సమయం మినహా, నా వ్యాసం లేకుండా Indian Opinon ప్రచురించబడలేదు. ప్రతి వ్యాసం అనా లోచితంగా, యుక్తాయుక్త వివేచన లేకుండా వ్రాయలేదు నేను; వాటిల్లో నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు

అతిశయోక్తి లేదు. నా వ్యాసాలలో ఏ విమర్శకుడూ ఒక్క తప్పు కూడా పట్టలేదు."

"Indian Opinion పత్రిక మొదలుపెట్టిన మొదటి నెలలోనే జర్నలిజం ఏకైక లక్ష్యం ప్రజాసేవ అని గ్రహించాను. వార్త పత్రిక ముద్రణశాల (Press) చాలా శక్తివంతమైనది. అడ్డు, అదుపులేని నీటి ప్రవాహం పల్లెలను, పంటలను నాశనం చేసినట్లే నియంత్రణ లేని కలం కూడా వినాశనం సృష్టిస్తుంది. నియంత్రణ లేని కలం విషపూరితమైన ఆయుధం కూడా. తగిన నియంత్రణ ఉంటేనే కలం యొక్క ఉప యోగం విదితమవుతుంది. ఇచ్చటే సంపాదకుడి గురుతరమైన బాధ్యత అవగతమవుతుంది."

"యదార్థానికి ఈ వార పత్రిక నాకు స్వీయ ఆత్మ నిగ్రహంలో శిక్షణ ఇచ్చింది. దీని ద్వారా నా ఆలో చనలను, భావజాలాన్ని నా స్నేహితులతో పంచుకోటానికి వీలు కల్పించింది. Indian Opinion పత్రిక ద్వారా వినిపించిన నా స్వరం నా విమర్శకుల నోళ్లను మూయించింది. వారు నన్ను విమర్శించటానికి ఏమీ దొరకలేదు. నిజానికి ఈ పత్రిక లేకపోతే నేను నిర్వహించిన 'సత్యాగ్రహం' సాధ్యమయ్యేది కాదు. ప్రతి వారం దక్షిణ ఆఫ్రికాలోని భారతీయ పాఠకులు 'సత్యాగ్రహ'ఉద్యమం గురించి తెలుసుకోవాలని ఎదురు చూసేవారు."

“ఈ పత్రిక ద్వారా నాకు మానవులలోని వేర్వేరు స్వభావాలు, ప్రవర్తనలు, ఆలోచనలను, ఇతర విషయాలను క్షుణ్ణంగా ఆకళింపుచేసుకోటానికి అవకాశం కలిగింది. నేను ఎల్లప్పుడూ సంపాదకుడు, పాఠకుల మధ్య సన్నిహితమైన మరియు స్వచ్ఛమైన బంధం నెలకొల్పటానికి ప్రాకులాడాను. ఈ పత్రిక పాఠకులనుంచి అనేక ఉత్తరాలు వచ్చాయి. వాటిల్లో పాఠకుల హృదయాలనుంచి సహజంగా ఉద్భవిం చిన భావాలు, స్పదనలు ప్రవహించాయి. వీటిల్లో పాఠకుల ఆలోచనలను బట్టి స్నేహపూర్వక ప్రశంశలు విమర్శలు, సలహాలు ఉన్నాయి.”

“వీటిన్నన్నిటినీ చదివి ఆకళింపుచేసుకుని సమాధానాలు ఇవ్వటం ఒక చక్కటి విద్యలాగా ఉండేది నాకు. తద్వారా ఈ పాఠకులతో నాకు విడదీయలేని అనుబంధం ఏర్పడింది. ఈ అనుబంధం వల్ల పాత్రికేయుడి బాధ్యత గురించి క్షుణ్ణంగా అర్థం చేసుకోటానికి వీలయింది నాకు. Indian Opinion పత్రిక ద్వారా వారితో నాకు ఏర్పడిన విడదీయలేని ఈ అనుబంధం భవిష్యత్తులో భారతదేశ స్వతంత్ర సమరంలో నేను చేయబోయే ప్రచారం సులభతరం అయింది, గౌరవప్రదంగా జరిగింది, శక్తివంత మైంది.” ----

1904 లో Indian Opinion పత్రిక ముద్రించటం, నిర్వహించటం ఆర్థికంగా చాలా కష్టతరంగా మారింది గాంధీజీకి. ఆయన తన మిత్రుడు, వ్యాపారవేత్త Albert H. West ను ఈ పత్రిక నిర్వహణ బాధ్య తను అప్పగించటం జరిగింది. అయన వెంటనే పత్రిక ముద్రణ వ్యవాహారాలను క్షుణ్ణంగా పరిశీలించి ఒక నివేదిక తయారుచేసి గాంధీజీకి సమర్పించారు. ఈ నివేదికలో “మీరు అనుకున్నట్లుగా ఈ పత్రిక లాభసాటిగా లేదు. ఇది పస్తుతం నష్ట మార్గంలో నడుస్తూ ఉంది. అకౌంట్ పుస్తకాలు అడ్డ దిడ్డంగా ఉన్నాయి. భారీ బకాయిలు వసూలు చేయాలి. ఈ పత్రిక నిర్వహణలో పూర్తిగా మార్పులు చేయాలి. కాని పెద్దగా భయపడనవసరం లేదు. మీరు అనుమతిస్తే వీటిని సరిదిద్దటానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఈ పత్రిక లాభాల్లో ఉన్నా, నష్టాల్లో ఉన్నా నేను దీని బాధ్యత తీసుకుంటాను.”

ఈ నివేదికను గాంధీజీ అంగీకరించి Albert West కు ఈ పత్రిక పూర్తి నిర్వహణ బాధ్యతను అప్ప గించి వెంటనే నాటాల్ వెళ్లిపోయారు. గాంధీజీ వెళ్లే ముందు మిత్రుడు Henry Polak ఆయనను కలిసి John Ruskin రచించిన పుస్తకం ‘Unto This Last’ ఇచ్చి దానిని చదవమని కోరటం జరిగింది.

అస్పృశ్యత; Phoenix Settlement (ఫీనిక్స్ సెటిల్మెంట్)

బ్రిటిష్ తత్త్వవేత్త, సకల విద్యాపారంగతుడు, University of Oxford ఆచార్యుడు అయిన John Ruskin

1860 లో Unto This Last గ్రంథం రచించారు. Johannesburg నుంచి నాటాల్ రైలు ప్రయాణం 24 గంటలు. ఆ ప్రయాణంలో ఒక్క నిముషం కూడా నిద్ర పోకుండా గాంధీజీ ఈ పుస్తకాన్ని పూర్తిగా చదివిన తరువాత అందులో రచయిత పొందుపరచిన ఆదర్శాలకు (ideals) అనుగుణంగా తన జీవితాన్ని మార్చుకోవాలని ఆయన

నిర్ణయించుకోవటం జరిగింది. ఈ పుస్తకం ఆయన మనస్సును ఎంతగా ఆకట్టు కుందంటే కొన్ని ఏళ్ల తరువాత ఈ పుస్తకాన్ని 'గుజరాతీ' భాషలోకి అనువదించి, దానికి 'సర్వోదయ' అని పేరు పెట్టారు.

ఈ పుస్తకం ద్వారా ఈ క్రింది మూడు ప్రధాన ఆదర్శాలు గాంధీజీకి ప్రస్ఫుటంగా అవగతం అయ్యాయి:

1. ఒక వ్యక్తిలో ఉన్న యొక్క మంచితనం ఇతరులు అందరిలోనూ ఉంటుంది. కాని దానిని ఆస్వాదించుకోవటంలోనే (అంది పుచ్చుకోవటంలోనే) ఉంటుంది తేడా.

2. ఒక మంగలి చేసే పని ఒక న్యాయవాది చేసే పనికి ఉన్న విలువలాంటిదే. ఈ ఇరువురి జీవనోపాధులలో ఉన్న విలువ ఒక్కటే.

3. ఒక కార్మికుడి జీవితం, భూమిని దున్నే రైతు జీవితం, హస్తకళాకారుడి జీవితం లాంటిదే. వీటిల్లో ఏమాత్రం తేడాలేదు.

ఈ మూడు ఆదర్శాలు గురించి ఈ విధంగా గాంధీజీ వ్యాఖ్యానించారు.

"మొదటి దాని గురించి నాకు తెలుసు. రెండవ ఆదర్శం గురించి నాకు కొంత తెలుసు, కాని పూర్తిగా కాదు. మూడవది నా మనస్సుకు ఎప్పుడూ తట్టలేదు. నిజానికి మొదటిది, రెండవది ఈ చివరి ఆదర్శంలో ఇమిడిపోయి పగటి కాంతి వలె స్పష్టంగా ఉన్నాయి గాని నా కళ్ళకు మాత్రం ఇంత వరకు కనపడలేదు. మరుసటి రోజు లేచి ఈ మూడు సూత్రాలను ఆచరణలో పెట్టాలని నిర్ణయించుకున్నాను."

"నా మనస్సులో ఒక మూల దాగియున్న ఈ విశ్వాసాలు, నమ్మకాల గురించి Ruskin తన పుస్తకం లో వివరించి, బయటకు తీసి నాకు చూపించాడు. అలా చేసి ఆయన నా జీవితాన్ని మార్చివేశాడు. ఒక కవి ఒక్కడే హృదయంలో దాగున్న ప్రతిభను బయటకు తీసుకురాగలడు. అలా అని అందరు కవులు ఒకే విధంగా ప్రభావితం చేయలేరు. ఎందుకంటే అందరు వ్యక్తులు సమానంగా పరిణామం చెందరు, స్పందించరు."

John Ruskin పుస్తకం ద్వారా రష్యన్ కవి, తత్త్వవేత్త Leo Tolstoy కు పట్టణ జీవితం కంటే గ్రామీణ జీవితంలోనే సంతృప్తి ఉంటుందని గాంధీజీకి తెలిసింది. అంతేగాక ఆయన సంపదను త్యజించి సామాన్యజీవితం గడిపినట్లు గాంధీజీ తెలుసుకున్నారు. అప్పటినుంచి గాంధీజీ జీవితంలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయి.

గాంధీజీ Unto This Last గ్రంథంలో వివరించిన ఈ విషయాలన్నీ, తద్వారా తన మనసులో ఉద్భ వించిన ఆలోచనలను Albert West తో చర్చించటం జరిగింది. ఈ చర్చలో Indian Opinion పత్రిక నిర్వ హణను ఒక వ్యవసాయ క్షేత్రానికి మార్చి అచ్చుట పని చేసే ప్రతి ఉద్యోగికి ఒకే జీవన వేతనం, అతను తన ఖాళీ సమయంలో

పనిచేటట్లుగా నియమించాలని గాంధీజీ ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదను Albert West ఆమోదించి ఆ విధంగా ముందుకు సాగాలని నిర్ణయించటం జరిగింది.

ఈ పత్రికలో పనిచేసే ప్రతి ఉద్యోగికి నెలకు £3 వేతనం ఉండేటట్లు. ఈ ఉద్యోగులందరికి వర్ణం, జాతీయతతో సంబంధంలేకుండా ఈ జీతం వర్తిస్తుంది. ఈ పత్రిక కార్యాలయం ఒక వ్యవసాయ క్షేత్రంలో తక్కువ ఖర్చుతో నిర్వహించాలి.

ఈ ప్రతిపాదనలను పత్రిక ఉద్యోగులతో చర్చించినప్పుడు చాలా మంది, ముఖ్యంగా మదన్ జిత్ వ్యవహారిక్ తీవ్రంగా వ్యతిరేకించారు. అలా చేస్తే పత్రిక మూత పడుతుంది అని గాంధీజీని హెచ్చరిం చారు. కాని ఈ పత్రికలో పనిచేసే ఒక ఉద్యోగి, గాంధీజీ పినతండ్రి పుత్రుడు చగన్ లాల్ గాంధి (Chagan Gandhi) ఈ ప్రతిపాదనను అంగీకరించారు. అతనితో పాటు పత్రికను ముద్రించే ఉద్యోగి గోవిందస్వామి కూడా అంగీకరించటం జరిగింది. చివరకు ఇతర ఉద్యోగులు కూడా పత్రిక నిర్వహణలో తలపెట్టిన మార్పులను అంగీకరించారు.

Phoenix Settlement; గాంధీజీ సహజ స్వభావం

తలపెట్టిన వారం రోజులలోనే డర్బన్ నగరానికి 25 కి.మీ. (14 మైళ్ళు) దూరంలో ఉన్న Phoenix అనే పట్టణంలో 80 ఎకరాల పండ్ల చెట్లు ఉన్న భూమికి 1,000 పౌండ్లు చెల్లించి గాంధీజీ చెల్లించి స్వాధీనం చేసుకోవటం జరిగింది. ఒకప్పటి ఈ వ్యవసాయభూమి దట్టమైన ముళ్ల పొదలతో, ఎండుగడ్డితో నిండి ఉంది. సర్పాలకు నిలయమైన ఈ బంజరు ప్రదేశంలో నివసించటం ప్రమాదకరం.

Phoenix Settlement అనే నామం సంతరించుకున్న ఈ భూమిని కొన్న వెంటనే బాగుజేసి కొంత మంది భారతీయ వడ్రంగులు, తాపీ పనివారు, తదితరులు గుడారాలలో నివసించి 75 అడుగులు పొడవు x 50 అడుగులు వెడల్పు ఉన్న భవనం ఒక నెల రోజులలో నిర్మించారు. గాంధీజీ Johannesburg తన న్యాయ వృత్తిలో నిమగ్నమైనా, వీలయినప్పుడు తరచుగా Phoenix వచ్చి ఇచ్చట జరిగే పనులను పర్యవేక్షిస్తుండేవారు. యదార్ధానికి ఆయన దృష్టిలో మట్టి గోడలు, వాటిపైన ఎండుగడ్డి కప్పుతో ఉన్న గుడిసెలు లాంటివి నిర్మిస్తే సరిపోతుందని భావించారు. కాని ఈ సూచనను ఆయన సహచరులు త్రోసి పుచ్చి చివరకు పైన వివరించిన భవనం నెలకొల్పారు.

గాంధీజీతో కొన్ని ఏళ్లుగా పనిచేసిన Miss Millie Polak ఆయన సహజ స్వభావం మనస్తత్వం గురించి ఇలా వివరించారు:

“గాంధీజీ సహజంగానే భోగవంతమైన, విలాసవంతమైన జీవితం కంటే సన్యాసి (ascetic) జీవితం గడపటానికి ఇష్టపడతారు. అసౌకర్యమయినా, కఠినమైనా, సాధారణ జీవితం గడపటం ఆయన సహజ ధోరణి. ఆయన

ముఖ్యావసరాలు చాలా తక్కువ. యదార్ధానికి జైలు జీవితం వంటిదే ఆయన గృహజీవితం కూడా. సుఖాలను త్యజించి కష్టాలు ఉన్న సమయంలో జీవించినట్లే మామూలు సమయాలలో కూడా జీవించమని తన అనుయాయులకు బోధిస్తారు."

Phoenix Settlement నుంచి Indian Opinion పత్రిక ప్రచురణ డిశంబర్ 1904 లో ప్రారంభమ యింది. భూమి ధర, ముద్రణాలయం ఏర్పరచటానికి అయిన ఖర్చు మొత్తం £5000 అయింది.

ఈ ముద్రణాలయంలో పనిచేయటానికి గాంధీజీ అనుయాయులు, మిత్రులు, బంధువులు ముందుకు వచ్చారు. వీరిలోఒక వ్యక్తి గాంధీజీ బంధువు మగన్ లాల్ గాంధి (Manganlal Gandhi). విధుల నిర్వహణలో ఇతను అందరికంటే మిన్న అని గాంధీజీ ప్రశంసించటం జరిగింది.

Phoenix ముద్రణాలయంలో ప్రచురించబడే Indian Opinion పత్రికకు కూడా 'మనసుఖ్ లాల్ నాజర్' సంపాదకుడుగా కొనసాగారు. మొదట్లో కొన్ని ఆటుపోట్లు ఎదురయినా గాంధీజీ, నాజర్ వీటిని అధిగమించి పత్రికను నిర్విఘ్నంగా నడిపారు. ఈ పత్రికకు డర్బన్ పట్టణంలో కూడా ఒక కార్యాలయం ఉంది.

ఈ పత్రికలో మనసుఖ్ లాల్ నాజర్ వ్రాసిన సంపాదకీయాలు నైతికతో నిండి చదువరులను వెంటనే ఆకట్టుకునేవిధంగా ఉండేవి. అటువంటి ఉత్తమ పత్రికా సంపాదకుడు 1906 లో జూన్ 4 వ తేదీన 44 వ ఏట మరణించారు. ఆయన మరణాన్ని జీర్ణించుకోలేని గాంధీజీ Indian Opinion పత్రికలో జూన్ 6 వ తేదీన వ్రాసిన సంస్మరణ (obituary) ఈ విధంగా ఉంది.

"నాజర్ లేనిదే ఈ పత్రిక (Indian Opinion) ఉనికిలోకి వచ్చేది కాదు. ఈ పత్రిక నిర్వహణ ప్రారంభ దశలో బాధ్యతలన్నిటినీ, ముఖ్యంగా సంపాదకీయ బాధ్యతలను, ఆయనే తన భుజాన వేసుకుని సమర్ధవంతంగా నిర్వహించారు. తన మితమైన విధానం (moderate policy), అభ్యుదయ భావాలతో నాజర్ ఈ పత్రికను సమర్ధవంతంగా నిర్వహించారు. ఆయన లేకపోతే ఈ పత్రిక నిలబడేది కాదు అనటంలో ఏమాత్రం అతిశయోక్తిలేదు."

త్వరితగతిలో ఉచ్చస్థితికి చేరిన ఈ వార పత్రిక 35,000 చదువరులకు చేరింది. కొన్నాళ్ల తరువాత ఆంగ్లంతో పాటు గుజరాతిలో కూడా ఈ పత్రిక ప్రచురించబడింది. Phoenix Settlement కొన్నాళ్ళకు ఒక చిన్న గ్రామంగా వృద్ధిచెందింది. గాంధీజీతో సహా కొంతమంది ప్రవాస భారతీయులు తమ భార్య, పిల్లల ను దక్షిణ ఆఫ్రికా తీసుకువచ్చి ఇచ్చట స్థిరపడ్డారు. ★★★

వచ్చే నెల సంచికద్వారా గాంధీజీ గురించి మరింత ఆసక్తికర విశేషాల గురించి తెలుసుకుందాము.

.

COMMENTS